GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : మంగళవారం- సెప్టెంబర్, 17-2024 పేజీలు : 3


## కొత్త రేషన్ కార్డులు అందజేస్తాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**టీ మీడియా, సెప్టెంబర్16, హైదరాబాద్**

:కొత్త రేషన్ కార్డులపై ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దీనికోసం అక్టోబర్ నుంచి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు.. నాలుగో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో . కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. మరోసారి సమావేశం కావాల్సి ఉందని తెలిపారు. గత పదేళ్లలో నామమాత్రంగా రేషన్ కార్డులు ఇచ్చారని అన్నారు.అలాగే.. ఖరీఫ్ నుండి సన్న వడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయలు అదనంగా ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా.. జనవరి నుండి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇవ్వబోతున్నామని మంత్రి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పారదర్శకంగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి అనుకుంటున్నామన్నారు. .. గత ప్రభుత్వ హయాంలో 49,476 కార్డులు మాత్రమే ఇచ్చారని తెలిపారు. అవి కూడా బై ఎలక్షన్ ఉన్న నియోజక వర్గాల్లో మాత్రమే ఇచ్చారన్నారు. ఒక సిష్టమేటిక్‌గా ఎక్కడ ఇవ్వలేదని.. తమ ప్రభుత్వ హయాంలో అర్హులైన అందరికి ఇస్తామని తెలిపారు. ఈనెల 21న మరోసారి భేటీ అయి ఓ నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# బై బై గణేషా...



## హుస్సేన్‌సాగర్ వేదికగా చివరి అంకం



- మహా నిమజ్జనానికి ప్రారంభం
- ఆదివారం నుంచేశోభాయాత్రలు
- 18దాకా ట్రాఫిక్ ఆంక్షలు

**టీ మీడియా, సెప్టెంబర్16, హైదరాబాద్ బ్యూరో :**

మహా గణేష్ నిమజ్జనోత్సవానికి భాగ్యనగరం లోప్రారంభం అయింది.రెడీ వినాయక మండపం ఏర్పాటు చేసిన ఎనిమిది రోజులు పూర్తి కొన్ని ప్రాంతాల్లో నిమజ్జనోత్సవం నిర్వహిస్తున్నారు. మంగళవారం (నేడు ) భారీ ఎత్తున నిమజ్జనోత్సవం నిర్వహణకు కమిటీలు సన్నాహాలు చేస్తోంది. అదే విధంగా అందుకు అధికారులు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానంగా ఖైరతాబాద్, బాలపూర్ వినాయక విగ్రహాలతోపాటు నగరంలో పలు మండపాల నుంచి మంగళవారం శోభాయాత్ర ప్రారంభమవుతుంది.

**క్యూకట్టిన గణనాథులు**

నగరం నలుమూలల నుంచి ట్యాంక్ బండ్‌కు గణనాథులు శోభాయాత్రలు ఆదివారం రాత్రి ప్రారంభమయ్యాయి. దీంతో హుస్సేన్‌సాగర్ చుట్టుపక్కల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. నిమజ్జనానికి వచ్చే వినాయకులతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. గణనాథుల వాహనాలు క్యూ కట్టాయి. ఖైరతాబాద్ నుంచి ఎంజే మార్కెట్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఆదివారం కావడంతో నగరంలోని చాలా విగ్రహాలు ట్యాంక్‌బంక్‌కు చేరుకున్నాయి. అయితే విగ్రహాలను తరలిస్తున్న వాహనాలను నియంత్రించేందుకు ఎవరూ లేకపోవడం, వాటిల్లో చాలావరకు భారీ వాహనాలు ఉండడంతో



దారిపొడవునా గంటల తరబడి సమయం పడుతున్నది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 20 నిమిషాల ప్రయాణానికి రెండు గంటల సమయం పడుతున్నది.

**నిమజ్జనం దృష్ట్యా**

%హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం సందర్భంగా మంగళ, బుధవారాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున గణేష్ విగ్రహాలు హుస్సేన్ సాగర్ వైపు రానుండటంతో నగర వ్యాప్తంగా ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేయబోతున్నారు. సిటీలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రధాన మార్గాల్లో విగ్రహాల ఊరేగింపులు వెళ్లేందుకు వీలుగా సాధారణ ట్రాఫిక్ పై ఆంక్షలు విధించారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని సెప్టెంబర్ 17, 18తేదీల్లో నగర వ్యాప్తంగా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు.

**యాత్రలు కొనసాగే ప్రాంతాలు**

–బాలాపూర్ నుంచి గుర్రం చెరువు ట్యాంక్‌పై కట్టమైసమ్మ ఆలయం దగ్గర గణేష్ విగ్రహ ఊరేగింపు కేశవగిరి, చాంద్రాయణగుట్ట ఫ్లైఓవర్ (లెఫ్ట్ టర్నింగ్), ఎంబీఎన్ఆర్ ఎక్స్ రోడ్, ఫలక్‌నుమా రైల్వే ఓవర్ బ్రిడ్జ్, ఆలియాబాద్, చార్మినార్, మదీనా, అఫ్జల్‌గంజ్, మొహంజాయి మార్కెట్, అబిడ్స్ ఎక్స్ రోడ్, బషీర్‌బాగ్, లిబర్టీ జంక్షన్, ఎన్టీఆర్ మార్గ్, పీవీఎన్ఆర్ మార్గ్‌లో అంబేడ్కర్ విగ్రహం వైపు.సికింద్రాబాద్ నుంచి వచ్చే వినాయక విగ్రహ ఊరేగింపులు సంగీత్ థియేటర్, ప్యాట్నీ, ప్యారడైజ్ జంక్షన్, ఎంజీ రోడ్డు, కర్బలా మైదాన్, ట్యాంక్‌బండ్ మీదుగా నెక్లెస్ రోడ్డు వైపు,చిలకలగూడ కూడలి నుంచి వచ్చే విగ్రహాలు గాంధీ ఆసుపత్రి, ఆర్టీసీ క్రాస్ రోడ్, నారాయణగూడ ఫ్లైఓవర్, వై.జంక్షన్, హిమాయత్‌నగర్ నుంచి లిబర్టీ వైపు.– ఉప్పల్ నుంచి వచ్చే గణేష్ ఊరేగింపులు

మిగతా 3లో

## నేడు సీఎం పదవికి రాజీనామా

### గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన కేజ్రీవాల్

**-ఆప్ చీఫ్‌తో సిసోడియా భేటీ**



**టీ మీడియా, సెప్టెంబర్16, ఢిల్లీ:**

దేశ రాజధాని ఢిల్లీలో పొలిటికల్ హీట్ నెలకొంది. మరో రెండు రోజుల్లో ఢిల్లీ సీఎం పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఆయన రేపే సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు సమాచారం.ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సెప్టెంబర్ 17, మంగళవారం తన పదవికి రాజీనామా చేసే అవకాశం ఉంది' అని ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు తెలిపినట్లు ఇండియా టుడే నివేదించింది. ఇందుకోసం కేజ్రీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అపాయింట్‌మెంట్ కోరినట్లు ఆప్ వర్గాలు తెలిపినట్లు సదరు నివేదిక పేర్కొంది. రేపు సాయంత్రం 4:30 గంటలకు ఎల్జీని కేజ్రీ కలిసే అవకాశం ఉంది. ఆ తర్వాత తన రాజీనామాను సమర్పించొచ్చని సదరు వర్గాలు తెలిపినట్లు ఇండియా టుడే వెల్లడించింది. ఇదిలా ఉండగా.. పార్టీ తదుపరి చర్యలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఆప్ సీనియర్ నాయకులు సమావేశం కానున్నారు. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ అరెస్టైన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శుక్రవారం ఆయన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత ఆదివారం ఆప్ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి తొలిసారి ప్రసంగించారు. ఈ సందర్భంగా తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. మరో రెండు రోజుల్లో శాసనసభా పక్ష సమావేశం నిర్వహించి తన స్థానాన్ని భర్తీ చేసే అంశంపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. దీంతో ఢిల్లీ తదుపరి సీఎం ఎవరన్నదానిపై ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తోంది.ఇదే సమయంలో పలువురు నేతల పేర్లు తెరపైకి వచ్చాయి. అందులో ప్రముఖంగా వినిపిస్తున్న పేరు అతిశీ. కేజ్రీవాల్ జైల్లో ఉన్న సమయంలో అన్నీ తానై పార్టీ వ్యవహారాలు, ప్రభుత్వ బాధ్యతలను చక్కదిద్దారు. ప్రభుత్వంలోని మొత్తం

మిగతా 3లో



## మితిమీరుతున్న హిజ్రాలు

- అడిగినంత డబ్బులు ఇవ్వాలని డిమాండ్

**టీ మీడియా, సెప్టెంబర్ 16, మహానంది**

:మహానంది మండలంలోని పాలేరు వాగు,బోయలకుంట్ల మెట్ట వద్ద ,హిజ్రాల ఆగడాలు రోజు రోజుకుమితిమీరిపోతున్నాయని ప్రయాణికులు, భక్తులు, ప్రజలు వాపోతున్నారు. సోమవారం మహానంది పుణ్యక్షేత్రానికి స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తులు, తిరుగు ప్రయాణంలో మహానంది నుండి బోయలకుంట్ల వెళ్ళే దారిలో, పాలేరు వాగు వద్ద ఉన్న కర్రెమ్మ గుడి వద్ద భక్తుల బస్సును హిజ్రాలు బస్సు ని ఆపారన్నారు. వారు డబ్బులు అడగగా, 20, లేదా 30 రూపాయలు ఇస్తామని చెప్తే,దౌర్జన్యంగా ఎక్కువ డబ్బులు అడిగారని, డబ్బులు ఇవ్వకపోయేసరికి బస్సు అద్దాలు పగలగొట్టడం జరిగిందని తెలిపారు. ఒక్కొక్కరు 100 రూపాయలు ఇవ్వాలని, ఇవ్వకుండా ఉండడంతో, బస్సులోకి ఎక్కి మహిళలు, పిల్లలు, పురుషులు అని చూడకుండా చీరలు, వేసుకున్న డ్రస్సులు ఎత్తి చూపించి అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు.అటుగా వెళుతున్న భక్తులు, రైతులు, ప్రజలను హిజ్రాలకు ఆపి 10, 20 రూపాయలు ఇస్తుంటే, ఆగకుండా ఎక్కువ డబ్బులు ఇవ్వాలని, ఇవ్వకపోతే,హిజ్రాలు ఇష్టం వచ్చినట్టు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ప్రయాణికులు చెబుతున్నారు. ఎవరికి చెప్పుకోలేక ఎవరికి చెప్పుకున్నా హిజ్రాలే కదా పోనీవులే అంటూ ఉన్నారు.బిక్షాటన చేస్తున్న విషయం హిజ్రాలు మరిచి, నోటికి వచ్చిన శాపాలు పెడుతూ, నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ, గలీజ్ గా వారి వస్త్రాలను ఎత్తి చూపిస్తూ, ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు.గుంతల రోడ్డుతో శతమతమవుతున్న ప్రజలకు,భక్తులకు,రైతులకు హిజ్రాల ఆగడాలు తీవ్ర భయాందోళనకు గురిచేస్తుందన్నారు.
పోలీసు, ఆలయ అధికారులు స్పందించి భక్తుల మనోభావాలు దెబ్బ తీనకుండా, హిజ్రాల ఆగడాలు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు భక్తులు, రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## రిజిస్టార్ కార్యాలయాలలో రాచరికపు పోకడలు రద్దు

### ప్రభుత్వ కార్యదర్శి ఆర్పి సిసోడియా

**టీ మీడియా, సెప్టెంబర్16,విజయవాడ**: రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల ద్వారా ప్రజలకు మరింత స్నేహ, మర్యాద పూర్వక వాతావరణం కల్పించడమే తమ ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా అన్నారు. విజయవాడ గుణదల సబ్ రిజిస్టార్ కార్యాలయంలో సోమవారం సబ్ రిజిస్టార్ ప్రత్యేక పోడియం తొలగించే కార్యక్రమానికి సిసోడియా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వయంగా పోడియం తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం మీడియా ప్రతినిధులతో సిసోడియా మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో మార్పులకు సబ్ రిజిస్టార్ల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆసనాలు, పోడియంలను తొలగించి ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో మాదిరి అదే తరహా సౌకర్యాలను రిజిస్టార్ కార్యాలయాలలో కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామన్నామని, ఫలితంగా క్రయవిక్రయదారులు మంచి వాతావరణంలో సేవలను పొందగలుగుతారన్నారు. అత్యంత పారదర్శకతను పాటించేలా అన్ని చర్యలను తీసుకుంటున్నామన్నారు.స్థానిక శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో రాచరిక పోకడలకు స్వస్తి పలికి సాధారణ, ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారులు కూడా ప్రజాసేవకులే అనే భావన ప్రజలలో కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో రిజిస్టార్ పోడియం చూస్తే ప్రజలకు మనం కోర్టులో ఉన్నామనే భావన కలగకుండా ఉండేందుకే ఇటువంటి మార్పులు తీసుకు వస్తున్నామన్నారు. బ్రిటిష్ ప్రభుత్వ కాలం నాటి రాచరిక పోకడలు కొన్ని ప్రభుత్వ కార్యాలయాలలో నేటికీ కొనసాగుతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితులు ప్రజల మనోభావాలలో కొంత అభద్రత, భయాందోళన వాతావరణాన్ని కల్పించే అవకాశం ఉందన్నారు. ఉద్యోగులు, అధికారుల సమానత్వంతో క్రయవిక్రయదారులు మర్యాదపూర్వకమైన సేవలను పొందగలుగుతున్నామనే భావన కల్పించగలుగుతామన్నారు.ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని కల్పిస్తున్న క్రయవిక్రయదారులను ఎంతో మర్యాదపూర్వకంగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గత రాచరిక పోకడలకు స్వస్తి పలికేందుకు రిజిస్టార్,



స్నేహపూర్వక వాతావరణం కల్పించాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశమన్నారు. ఇటువంటి సంస్కరణలు ప్రజల ఆకాంక్షలకు

మిగతా 3లో



## భద్రాద్రి జిల్లా

## కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సాహసం

- అడవిలో ఒంటరిగా 8 కి.మీ
- ఆదివాసులతో కలసి 16 కి.మీ నడక

**టి మీడియా,సెప్టెంబర్ 16,చంద్రుగొండ:**

భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ వి జితేష్ పాటిల్ సాహసం చేశారు. ఆదివారం ఉదయం 6 గంటలకు చంద్రుగొండ మండలం బెండల పాడు అడవి ప్రాంతానికి చేరుకున్న అతను%ౌ% ఎనిమిది కిలోమీటర్లు అడవి మార్గంలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్లి.. పల్లేరు వీరభద్రస్వామి ఆలయంతో పాటుగా.. అటవీ ప్రదేశాన్ని సందర్శించారు. తన ఈ పర్యటనలో ఏ ఒక్క అధికారికి కూడా సమాచారం ఇవ్వకుండా స్వయంగా ఆయనే అక్కడి గ్రామస్తులను వెంట తీసుకొని అడవిలోకి బయల్దేరారు.చంద్రుగొండ ఆదివాసులతో కలసి బెండాలపాడు అడవుల్లో 16 కి.మీ దూరం నడుస్తూ కనకగిరి కొండలను ఎక్కుతూ ప్రకృతిని ఆస్వాదించారు. కొండలపై ఉన్న కాకతీయ రాజుల స్థావరాలను, కొనేరులను, దేవాలయాలను సందర్శించారు. ఆదివాసులు తయారు చేసిన వెదురు వస్తువులను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ%ౌ%. ఈరోజు తాను ఒక అద్భుతమైన ప్రదేశాన్ని చూశానని చెప్పారు. విహార యాత్రల కోసం వేరే రాష్ట్రాలు, దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, బెండాల పాడు అటవీ ప్రాంతం ఒక అద్భుత విహార యాత్ర ప్రాంతమని ఆయన అభివర్ణించారు.



## కెనడాలో హైదరాబాద్ యువకుడు మృతి

**టీ మీడియా, సెప్టెంబర్16,హైదరాబాద్:**

కెనడాలో హైదరాబాద్ వాసి మృతి చెందిన విషాద ఘటన చోటు చేసుకుంది.. ఇటీవలే కెనడాలో మాస్టర్స్ పూర్తి చేసిన హైదరాబాద్ వ్యక్తి సెప్టెంబర్ 15 ఆదివారం తన సోదరుడి పుట్టినరోజు జరుపుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు టొరంటో సరస్సులో మునిగిపోయాడు. మృతుడు రంగారెడ్డి జిల్లా మీర్‌పేటకు చెందిన ప్రణీత్‌గా గుర్తించారు. అతను కెనడియన్ విశ్వవిద్యాలయంలో తన డిగ్రీని పూర్తి చేశాడు. స్నేహితులతో ఉంటూ ఉద్యోగం కోసం చూస్తున్నాడు.హైదరాబాద్ మీర్‌పేటకు చెందిన ప్రణీత్.. తన అన్న పుట్టిన రోజు సందర్భంగా స్నేహితులతో కలిసి టోరంటోలోని లేక్ క్లియర్‌కు స్విమ్మింగ్ చేసేందుకు వెళ్లారు. ఈత కొడుతూ ప్రమాదవశాత్తూ నీట మునిగి ప్రణీత్ చనిపోయాడు. మృతుడి తల్లిదండ్రులకు స్నేహితులు సమాచారం అందించారు. స్థానిక

మిగతా 3లో

## రాజీవ్ విగ్రహాన్ని ఎవరు తొలగిస్తారో చూస్తాం




- సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా, సెప్టెంబర్ 16, హైదరాబాద్ బ్యూరో:**

కాంగ్రెస్ ప్రభుత్వం పంతం నెగ్గించుకుంది.. సెక్రటేరియట్ ముందు దివంగత మాజీ ప్రధాని విగ్రహాన్ని ఆవిష్కరించింది. అనేక వివాదాలు, విపక్షపార్టీ ఆక్షేపణల నడుమ సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ భారీ విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందరర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తాము ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఎవరు తొలగిస్తారో చూస్తామన్నారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెడతామన్నారు. సొంత విగ్రహం పెట్టుకుందామనే ఇక్కడ స్థలం ఖాళీగా ఉంచుకున్నారని ఆరోపించారు. తెలంగాణ కోసం బీఆర్ఎస్ నేతలు చేసిన త్యాగాలు ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే కేసీఆర్ కుటుంబం ఒక్కరు కూడా హాజరు కాలేదన్నారు. కొంతమంది మిడతల దండును ప్రజల మీదకు ఉసి గొల్పుతున్నారని.. కాంగ్రెస్ కార్యకర్తలు తరిమికొట్టాలంటూ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఐదేళ్లు మహిళకు మంత్రి వర్గంలో చోటు ఇవ్వని వారికి మహిళా అభివృద్ధి గురించి ఏం తెలుస్తోందన్నారు. రాజీవ్ గాంధీ తెచ్చిన కంప్యూటర్ పరిజ్ఞానంతోనే కేటీఆర్ అమెరికా వెళ్లి జాబ్ చేశారని.. ఐటి మంత్రి అయ్యారంటూ పేర్కొన్నారు. త్యాగాలు అంటే నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ కుటుంబానిదేనన్నారు.తెలంగాణ ఇచ్చింది మేము.. తెలంగాణ తెచ్చింది మేము.. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టేది మేము.. అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గాంధీ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసిందని.. అయితే.. కొందరు వారసత్వ రాజకీయాలపై మాట్లాడుతున్నారని..చేసిన త్యాగాలు ఏంటో చెప్పాలన్నారు.

**బీఆర్ఎస్ ఆగ్రహం..**

ఇదిలాఉంటే.. సెక్రటేరియట్ ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ ఫైర్ అయింది.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తొలగిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ తల్లి ఉండాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఏంటని ప్రశ్నించారు మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి. ఇదే స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలనుకున్నామన్నారు. రాజీవ్ విగ్రహం తొలగింపుపై ప్రజల అభీష్టం మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ చేసిన సీఎం రేవంత్..

**టీ మీడియా, సెప్టెంబర్16, హైదరాబాద్ బ్యూరో**

:తెలంగాణ సచివాలయ ప్రాంగణంలో సోమవారం భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేయగా.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు.



## మోక్షగుండం విశ్వేశ్వరయ్య మనకు ఆదర్శం

**టీ మీడియా,సెప్టెంబర్ 16, గోదావరిఖని ప్రతినిధి:**

ఆర్. జి- 1,ఏరియా జిఎం కార్యాలయంలో సోమవారం ఇంజనీర్స్ డే పురస్కరించుకొని ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి ఆర్. జీ-1, జీఎం లలిత్ కుమార్ పూలమాలవేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన నిరాడంబరత భారత జాతీయ అభివృద్ధికి చూపిన అంకిత భావం వలన భారతరత్న బిరుదు లభించింది అని బ్రిటిష్ వారు సైతం ఆశ్చర్యపోయే విధంగా ఆయన ఆలోచనలు, ప్రతిభ ఉండేదని ప్రస్తుత ఇంజనీర్లు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మన రాష్ట్రంలో హైదరాబాదులో మూసినది వరదల నివారణకు గొప్ప మార్గ దిశ నిర్దేశకులు అని ఆటోమేటిక్ వరద గేటుల వ్యవస్థలతో పాటు అనేక సివిల్ ఇంజనీర్ పనులు మరియు నూతన ఆలోచన విధానంతో మార్గ దిశ నిర్దేశం గా జటిల సమస్యలు ఎదురైనప్పుడు ఉత్తమ సలహాలు జాతి శ్రేయస్సు అభివృద్ధి కొరకు అందించారని అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య పలు చిన్న గ్రామాల్లో కూడా అనేక ఆవిష్కరణ చేపట్టారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా నీతిమంతు మంతంగా జాతి అభివృద్ధికి మన వంతు పాత్ర నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వరరావు పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆర్ఎల్ఎఫ్ సీఎం ఓ ఏ ఐ ప్రతినిధి క్రాంతి కుమార్, ఏజీఎం సివిల్ నాగేశ్వరరావు, ఏజిఎంఐడి ఆంజనేయులు, ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజిఎం ఫైనాన్స్ బాయ్,డీజిఎం క్వాలిటీ సాయి ప్రసాద్, సీనియర్ పిఓ హనుమంతరావు, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఒక్క హామీ నెరవేర్చేని కాంగ్రెస్

**-పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము**

**టీ మీడియా, సెప్టెంబర్ 16, వనపర్తి బ్యూరో :** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చురాము ఆధ్వర్యంలో సోమవారం ఎకో పార్క్ కలకొండ శీను, శ్రీధర్ వాకింగ్ గ్రూప్ సభ్యులు నమోదు చేసుకోవడం జరిగింది. పాలిటెక్నిక్ గ్రౌండ్ మార్నింగ్ వాకర్స్ నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రధాని దేశ నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పథకాలు సభ్యత్వ నమోదులో నెంబర్లు 8800002024 మిస్డ్ కాల్ ఇస్తే దీంట్లో మన యొక్క పూర్తి బయోడేటా పెట్టాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా వారికి వారి ఇంటికే వస్తాయి నరేంద్ర మోడీ చెప్పింది చేస్తారు.కాంగ్రెస్ ప్రభుత్వము ఆరు గ్యారంటీలు అని చెప్పి గద్దెనెక్కి ప్రజలకు ఒక్క హామీ కూడా నిజాయితీగా నెరవేర్చలేదు.అన్నారు.. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ పాల్గొన్నారు.



## మృతున్ని కుటుంబ సభ్యులను పరామర్శించిన

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 16, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణం, మూడో వార్డు.. బి.ఆర్.ఎస్ మైనారిటీ నాయకులు ఫజల్ సోదరుడు అప్సర్ రాత్రి గుండె పోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలి అని అన్నారు.నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల.అశోక్,సదుర్ల.రమేష్, జో హేబ్ హుస్సేన్,ఇమ్రాన్, ఆరిఫ్,పాషా, చిట్యాల.రాము, అస్లాంముద్దసార్,ఖలీల్,తోట.శ్రీను నసీం ఖాన్ తదితరులు ఉన్నారు.



## స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక దినోత్సవం

**టీ మీడియా, సెప్టెంబర్ 16, వనపర్తి బ్యూరో**

: వనపర్తి డిపో ముందు ఘనంగా టిఎస్ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 46వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సోమవారం ఉదయం 11 గంటలకు స్థానిక వనపర్తి ఆర్టీసీ డిపో ముందు డిపో అధ్యక్షుడు జేవి స్వామి అధ్యక్షతన జరిగిన ఎస్డబ్ల్యూఎఫ్ యూనియన్ 46వ ఆవిర్భావం దినోత్సవం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వీరాంజనేయులు జండా ఆవిష్కరణ చేసినారు ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ గతంలో ఆర్టీసీలోప్రత్యేక పరిస్థితుల్లో ఎస్డబ్ల్యూఎఫ్ యూనియన్ ఆవిర్భవించడం జరిగింది. ఎస్డబ్ల్యూఎఫ్ యూనియన్ సిఐటియు కు అనుబంధంగా కార్మికుల ఐక్యతే ఎజండాగా ఆనాడు ఆవిర్భవించడం జరిగింది.నాటి నుండి నేటి వరకు కార్మిక సమస్యలే ఏజెండాగా కార్మికులందరి ఏకం చేసి ప్రతి సమస్యపై పోరాడి సాధించుకోవడం జరిగింది. ఇదే ఎస్డబ్ల్యు.ఎఫ్ ఆవిర్భవ లక్ష్యం.రోజురోజుకు పెరుగుతున్న పనిభారాలు, అధికారుల వేధింపులు అలాగే ప్రభుత్వం తీసుకొచ్చిన మహలక్ష్మీ పథకం వల్ల కార్మికుల పరిస్థితి దయనీయంగామారిందిఒకపక్క వేతన సవరణ లేక, పాత బకాయిలు చెల్లించలేక ఆర్థికంగా కార్మికులు కొట్టుమిట్టాడుతున్న పరిస్థితులు ఉన్నాయి. వీటన్నింటి సాధన కోసం యస్డబ్ల్యూఎఫ్ యూనియన్ రూపొందించే పోరాటాలలో ఐక్యంగా పాల్గొనాలని, మున్ముందు కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ సీనియర్ నాయకులు ఆర్.వి. గౌడ్ ని శాలువతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, డిపో కార్యదర్శి ఏ కృష్ణయ్య, రీజియన్ ప్రచార కార్యదర్శి కాంతి కుమార్, సహాయ కార్యదర్శి ఎం డి ఖయ్యాం, నందిమల్ల రాములు, తదితరులు మాట్లాడారు. అనంతరం కేక్ కటింగ్ కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసినారు. సి నాగేశ్వర్, బి కృష్ణ, కే శ్రీనివాసులు, ఈ కార్యక్రమంలో ఇతర యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. వారికి ఎస్డబ్ల్యూఎఫ్ డిపో కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు.



## వరద బాధితులకు ఎంపీపీ ఆర్థిక సహాయం.

**టీ మీడియా, సెప్టెంబర్ 16, మహానంది:**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయ నిధికి మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని విరాళం అందజేశారు. సోమవారం మహానంది మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని చేతుల మీదుగా రూ.50,000 వేల రూపాయలను, వేల్పనూరులోని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్వగృహం నందు అందజేశారు.వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికిరూ. 50 వేల రూపాయలు అందజేయగా, ఆమెను ఎమ్మెల్యే అభినందించారు.



## వరద బాధితుల కు సహాయం

**టీ మీడియా,సెప్టెంబర్ 16, వైరా ప్రతినిధి :**

నా ఖమ్మం కోసం నేను ఇటీవల భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ఖమ్మం మున్నేరు వరద ప్రాంతాల బాధితులకు వైరా మున్సిపాలిటీ పరిధిలో గల విజ్ఞాన్ స్కూల్ వారు మున్నేరు వరద ప్రాంతాల బాధితుల కోసం సీఎం సహాయనిధి కొరకు విజ్ఞాన్ స్కూల్ వారు లక్ష రూపాయలకు పైగా సీఎం సహాయనిధికి సహాయం చేశారు ఈ కార్యక్రమం ను వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ జెండా ఊపి కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ సి ఎహెచ్ వేణు విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ జయప్రకాశ్ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత విజ్ఞాన్ స్కూల్ ఉపాధ్యులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



# వైభవోపేతంగా గణేష్ శోభాయాత్ర

**- ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**టి మీడియా,సెప్టెంబర్ 16,ఖమ్మం**

:నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ శోభాయాత్ర వైభవోపేతంగానిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గాంధీ చౌక్ వద్ద నుండి నిర్వహించే గణేష్ శోభా యాత్రను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి, ఖమ్మం పట్టణంలో శోభాయాత్ర నిర్వహణ సంతోషదాయకంగా, వైభవోపేతంగా జరగాలని, వినాయకుని నిమజ్జనం సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

వినాయకుడి దయతో, కృపతో అనుకోని వరదలు వచ్చినప్పటికీ మనం బయట పడ్డామని, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, ప్రజా ప్రతినిధులంతా క్షేత్ర స్థాయిలో ఉంటూ ప్రజల ప్రాణాలను రక్షించుకున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటికి ప్రభుత్వ సహాయం అందించి, ఖమ్మం పట్టణాన్ని యధావిధిగా పునరుద్ధరించడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, సహకరించిన ఖమ్మం ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం ప్రజలు అందించిన స్ఫూర్తి , సహకారం, శక్తితో ఖమ్మం పట్టణ అభివృద్ధికి విగ్నేశ్వరుడి దయతో శాయశక్తుల కృషి చేస్తానని మంత్రి తెలిపారు. వినాయక చవితి ప్రకృతికి సంబంధించిన పండుగని, భవిష్యత్తులో ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయకులకు ప్రాధాన్యత కల్పించాలని మంత్రి కోరారు. మట్టి వినాయకులను ప్రతిష్టించకపోతే నిమజ్జనానికి కూడా భవిష్యత్తులో ఉత్సవ కమిటీలు అనుమతించవద్దని, ప్రకృతి సంరక్షణలో గణేష్ ఉత్సవ కమిటీలు ముందుకు వచ్చి కఠినంగా ఉండాలని మంత్రి తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బాలగంగాధర్ తిలక్ ప్రారంభించిన వినాయక చవితి వేడుకలు దేశ వ్యాప్తంగా విస్తరించాయని అన్నారు.సమాజంలోని పేదలు, మధ్యతరగతి, ఉన్నత వర్గాలకు చెందినవారు, అన్ని వర్గాల ప్రజలు చేసుకునే పండగ అని, దీనికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు ఘనంగా చేశామని అన్నారు. మన జీవన విధానం సజావుగా కొనసాగడానికి ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు కల్గకుండా ఉండాలని, సమాజం భారత దేశంగా ఉండాలని విఘ్నేశ్వరుని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, ఈ కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతంగా సజావుగా జరుపుకోవాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగవద్దని అన్నారు. సజావుగా వినాయక నిమజ్జనం నిర్వహించడంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధికారులకు, పోలీసులకు సహకారం అందించాలని మంత్రి సూచించారు.భవిష్యత్తులో గణేష్ శోభాయాత్ర మరింత ఘనంగా నిర్వహించేందుకు ఇంకా ఏమైనా ఏర్పాట్లు చేయాల్సి ఉన్న, సౌకర్యాలు కల్పించాల్సి ఉన్న ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం ప్రజలు ఎల్లప్పుడూ ఇదే విధంగా ఐక్యమత్యంతో అన్ని వర్గాల ప్రజలు ఉంటూ అభివృద్ధి సాధించాలని, మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని మంత్రి తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్నరు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇటీవల వచ్చిన భారీ వరదల నుంచి భగవంతుని ఆశీస్సులతో మన జిల్లా బయటపడిందని, వరదలు వచ్చిన సమయంలో బాధితులను ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో అందరం కలిసి పని చేశామని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు క్షేత్రస్థాయిలో అందించిన సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ కొనియాడారు. విఘ్నాలు తొలగించే ఆ వినాయకుడుని ప్రజల జీవితాల్లో ఉన్న కష్టాలు, వరదల వల్ల వచ్చిన ఆపద నుంచి ప్రజలు పూర్తిస్థాయిలో బయటపడే విధంగా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం నిమజ్జనానికి గణేషులు బయలుదేరారుఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు డిసిపి ప్రసాద రావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## నిత్యవసర సరుకులు అందించిన హ్యూమన్ రైట్స్ సొసైటీ

**టి మీడియా, సెప్టెంబర్ 16,వైరా ప్రతినిధి:**

ఇటీవల తుఫాను దాటికి మున్నేరు వరదలతో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితులకు మేము సైతం అంటూ హ్యూమన్ రైట్స్ సొసైటీ బృందం ఖమ్మంలో గల పద్మావతి నగర్ లో వారిని పరామర్శించి నిత్యావసర సరుకులైన బియ్యం, నూనె, ఉల్లిగడ్డలు, బంగాళాదుంపలు, దోసకాయలు, బిస్కెట్ పాకెట్స్ మరియు దుప్పట్లు టవల్స్, చీరెలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ సొసైటీ మరియు బహుజన అభ్యుదయ సేవా సమితి ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా మాకు తోచిన సహాయాన్ని మీకు అందిస్తున్నామని అన్నారు. కష్ట సమయాల్లో ఒకరికొకరు అండగా ఉండి సహాయం చేసుకోవాలని తద్వారా కష్టం లో ఉన్నవారికి మనోధైర్యం కల్పించిన వారిగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ, బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం, సంస్థ డైరెక్టర్ ఆదూరి మణి,హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కన్వీనర్, లీగల్ అడ్వైజర్ ఇనపనూరి మహేందర్ నాథ్,రాష్ట్ర అధ్యక్షులు మోదుగు వినోద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిల్లుముంత వెంకటేశ్వరావు, రాష్ట్ర కోశాధికారి కువ్వారపు విజయరావు, ఖమ్మం టౌన్ అధ్యక్షురాలు బొల్లెపోగు ప్రేమకుమారి, అభి తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీ పరిరక్షణ హక్కుల సమితి అన్నదానం

**టీ మీడియా,సెప్టెంబర్ 16, పెద్దదోర్నాల :**

పెద్ద దోర్నాల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో మైనారిటీ పరిరక్షణ హక్కుల సమితి అధ్యక్షులు పూల బాబు ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ క్రమంలో మైనారిటీ పరిరక్షణ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు పూల బాబు మీడియాతో మాట్లాడుతూ నెలలో రెండు పర్యాయాలు, ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో మరియు ప్రభుత్వ వైద్యశాలలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలోప్రయాణికులకు,రోగులకుఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,అదేవిధంగామైనారిటీ పరిరక్షణహక్కుల సమితి ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరాలు,శ్రీశైలం వెళ్లే భక్తుల సౌకర్యార్థం మంచినీటి చలివేంద్రాలు, నిరుపేదలైన వారికి నిత్యవసర వస్తువులు అందించటం, మైనారిటీ పరిరక్షణ హక్కుల సమితి ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించటం, తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందనితెలియజేశారు,ఇటీవల కలెక్టర్ తమీమ్ అన్సారియా దోర్నాల లో పర్యటించిన సందర్భంగా నిరుపేదలైన వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశామని తెలియజేశారు, నిస్వార్థంగా కులమతాలకు అతీతంగాతమ సేవ కార్యక్రమాలునిర్వహిస్తున్నామనిపూల బాబు అన్నారు,ఈ కార్యక్రమంలో మైనార్టీ పరిరక్షణ హక్కుల సమితి అధ్యక్షులు పూల బాబు, షేక్ అబ్దుల్ కరీంఉపాధ్యక్షులు,ఎస్.కె అల్లాబకాష్,సెక్రటరీ, ఎస్.కె మహబూబ్బాషా సెక్రెటరీ, ఎస్కే వాజిత్, ఖజానా దారుడు, కార్యవర్గ సభ్యులు, ఎస్కే చికెన్ వలి, ఎస్కే సుభాని తదితరులు పాల్గొన్నారు,



## కుల గణన చేసి బీసీ లకు రిజర్వేషన్లు కల్పించాలి

**-డేగ శేఖర్ యాదవ్.**

**టీ మీడియా,సెప్టెంబర్ 16, చిన్నంబావి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కుల గణన చేసి బీసీ లకు నలభై రెండు శాతం రిర్వేషన్లను కల్పించాలని ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు బడుగులు, వెనుకబడిన తరగతుల వారికి శాపంగా తయారైందని చిన్నంబావి మండలానికి చెందిన బిసి సంఘం యువ నాయకుడు డేగ శేఖర్ యాదవ్, అన్నారు. ఈ డబ్ల్యు యస్, అంటే ఉన్నత కులాల్లో ఆర్థిక వెనుక బాటు ఆధారంగా విద్య, ఉద్యోగాల లో ఇచ్చే రిజర్వేషన్లు, వీరికి మొత్తం ఉద్యోగాల లో పది శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారు. సమాజం లో ఐదు శాతం ఉన్న వారికి పది శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సమంజసం కాదు అని అన్నారు. దీని వల్ల ముఖ్యంగా బీసీ అభ్యర్థులు అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు. ఎస్సి, ఎస్టీ, లకు వారి జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నారని, సమాజం లో యాభై ఐదు శాతం పైగా ఉన్న బీసీ లకు ఇరవై ఏడు శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తున్నారని అన్నారు. ఉదాహరణకు ఈ డబ్ల్యు యస్, రిజర్వేషన్ పొందిన మహిళా అభ్యర్థి, బీసీ మహిళ అభ్యర్థి, కన్నా తక్కువ మార్కులు తెచ్చుకున్నా ఉద్యోగం పొందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇది ఇటీవల తెలంగాణా పోలీస్ ఉద్యోగ నియామకల పరీక్ష లో, గురుకుల ఉద్యోగ పరీక్ష లో, నిరూపణ అయింది అని అన్నారు. ఈ డబ్ల్యు యస్, ద్వారా ఉన్నత వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించడం వల్ల అధిక మార్కులు తెచ్చుకున్న ఎస్సి, ఎస్టీ, బీసీ, అభ్యర్థులు ఓపెన్ క్యాటగిరి లో అవకాశాలు కోల్పోతున్నారనీ అన్నారు. ఉన్నత న్యాయస్థానం కూడా ఇటీవల కుల గణన చేయమని ఆదేశాలు జారీ చెప్పింది కనుక ఇది అమలు చేసి నలభై రెండు శాతం రిజర్వేషన్లను కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## దోమల కుట్టకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలి

**టీ మీడియా, సెప్టెంబర్ 16, మహానంది:**

దోమలు కుడితే సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని మహానంది విశ్రాంత తహసిల్దార్ జనార్దన్ శెట్టి పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం అబ్బీపురం గ్రామంలోని చెంచు కాలనీలో లయన్స్ క్లబ్, హర్ సెల్ఫ్ సొసైటీ, నాబార్డ్ సంస్థ వారి ఆధ్వర్యంలో గిరిజనులకు 40 దుప్పట్లు, దోమతెరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత తహసిల్దార్ జనార్ధన్ శెట్టి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు, విశ్రాంత డాక్టర్ రాజశేఖర్ హాజరై, గిరిజనులకు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మధు మాట్లాడుతూ..దోమ తెరలను ప్రతి ఒక్కరు వాడుకోవాలని, వ్యాధుల నుండి డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వంటి వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాబార్డ్ ఆఫీసర్ సుబ్బారెడ్డి, ఎఫ్ పి ఓ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి దస్తగిరి, హరి ప్రసాద్ రెడ్డి, వెంకట్రాముడు, నాగేశ్వర్ రెడ్డి, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై అధ్యయనం చేయాలి

**టీ మీడియా, సెప్టెంబర్16,వేంసూరు**

:గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై అధ్యయనం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు,నేత మల్లూరు చంద్రశేఖర్ లు పిలుపునిచ్చారు.

మండల పరిధిలోని చిన్నమల్లేల గ్రామంలో జరిగిన సీపీఎం గ్రామ శాఖ మహాసభలో పాల్గొన్న అర్వపల్లి,మల్లూరు లు మాట్లాడుతూ సీతారం ఏచూరి చూపిన పోరాట బాటలో పయనించాలని అప్పుడే దేశంలో కార్మిక వర్గ రాజ్య స్థాపన సాధ్యం అవుతుందన్నారు.అనంతరం పాల్గొన్న సీనియర్ నేత అర్వపల్లి గోపాలరావు మాట్లాడుతూ నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సుందరయ్య నాయకత్వంలో జయప్రదం అయ్యిందని,దానిని నేటి పాలకులు వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలంగాణ ప్రజానీకం తిప్పి కొట్టాలని అన్నారు.సీపీఎం ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు జరుగుతున్న కాలంలో గ్రామ శాఖ మహాసభలు నిర్వహించడం అభిన%శీ%ద నీయమని తెలిపారు.ముందుగా సీపీఎం జెండా ను గ్రామ సీనియర్ నేత ఎలిగినేని నాగేశ్వరరావు ఆవిష్కరించారు.గ్రామ సీపీఎం శాఖ కార్యదర్శి గా తిరిగి ఎలిగినేని రాంబాబు ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎలిగినేని రామారావు,పుల్లారావు,పుచ్చకాయల వెంకటేశ్వరరావు,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.





## నిత్యావసర సరుకులు అందజేసిన

## జే.ఎస్.రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ

**టీ మీడియా, సెప్టెంబర్ 16, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలోని 14 వ వార్డులో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రిక్షా కార్మికుడు ఎన్.అశోక్ ఇల్లు కూలిపోవడంతో అతడు దిక్కుతోచని స్థితిలో ఉండగా జే.ఎస్.రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అతనికి 25 కిలోల సన్న బియ్యం,గోధుమపిండి, కంది పప్పు,మంచి నూనె, సబ్బులు, ఇతర నిత్యావసరాలు అందించి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా బాధితుడు ఆపదలో నిత్యవసర సరుకులు అందించిన సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ దాతలు, ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె. ఎస్.ఆర్. ఫౌండేషన్ నిర్వాహకులు జె.సతీష్ రాజు, మహిమ రాజు, కర్ణ కుమార్, లెక్చరర్ సంతోష్ రాజు, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు

**టీ మీడియా, సెప్టెంబర్ 16,వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణంలో స్థానిక లక్ష్మీ గణపతి ఆలయం న్యూ గంజ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ బారాస జిల్లా అధికార ప్రతినిధి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, స్థానిక కౌన్సిలర్ భారతీయ ప్రేమాత్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు మారం బాలకృష్ణ , కార్యదర్శి రాకాసి శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు బొల్లం నగేష్, బండారు కృష్ణయ్య, అరవిందు, శ్రీధర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బండారు రఘు, గంధం రాజు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉదయము స్వామివారి అభిషేకంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అర్చన స్వామి వారి ఊరేగింపు చక్రస్నానంతో ఈ ఉత్సవం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. జోషి గోపాల్ శర్మ ఆధ్వర్యంలో ఇట్టి పూజా మహోత్సవం దిగ్విజయంగా పూర్తి చేయబడింది.





## మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఫ్రూట్స్ కిట్టును అందజేసినలిమ ఎం.డి అఫ్రోజ్

### ఎంఐఎం మండల అధ్యక్షులు

**టీ మీడియా, సెప్టెంబర్ 16, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ కేంద్రంలో మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పటల్ నందు వ్యాధిగ్రస్తులకు తదితరులకు బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయం నందు భిక్షాటన చేస్తున్న పేద మహిళలకు వృద్ధులకు ఫ్రూట్స్ కిట్టిన అందజేసిన ఎంఐఎం మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ సేవనే మాధవసేవగా సర్వమత సారాంశంగా పేదలకు తనకు తోచిన సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎం ఐ ఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి అఫ్రోజ్, ఉప అధ్యక్షుడు జకీర్, రాజశేఖర్, జాయింట్ సెక్రటరీ మస్తాన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయరాజ్, ఇర్ఫాన్, ముజ్జు,రెహన్, సమీర్, మునీర్, ముస్తాక్,తదితరులు పాల్గొన్నారు.




## నూతన ఎస్సైని సన్మానించిన గిరిజన నాయకులు

**టీ మీడియా సెప్టెంబర్ 16 విపనగండ్ల:**

విపనగండ్ల మండలానికి నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాణి, నీ కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై రాణి, మాట్లాడుతూ శాంతి భద్రతలకు విగాథం కలిగించకుండా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని గిరిజన సంఘం నాయకులకు సూచించారు. ఎస్సై రాణి, ని సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు గోపాల్ నాయక్, శివ నాయక్, రామ్ చందర్ నాయక్, గోపి నాయక్,తదితరులు,పాల్గొన్నారు.

# తొలి కంటెయినర్ ప్రభుత్వ పాఠశాల మంత్రి సీతక్క చేతుల మీదుగా శ్రీకారం





**టి మీడియా,సెప్టెంబర్ 16,ములుగు**

:రాష్ట్రంలో తొలి కంటెయినర్ స్కూల్ అందుబాటులోకి రానుంది. తొలిసారిగా ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ స్కూల్‌ను కంటెయినర్‌లో ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మంగళవారం నాడు ప్రారంభించనున్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని కాంతనపల్లి అటవీ ప్రాంతంలో బంగారుపల్లి ఆవాస గ్రామం ఉంది. ప్రస్తుతం గుడిసెలో నడుస్తున్న పాఠశాల శిథిలావస్తకు చేరుకుంది. అటవీ ప్రాంతం కావడంతో కొత్త పాఠశాల భవన నిర్మాణానికి అటవీ అధికారులు అనుమతులివ్వలేదు. దీంతో ఇక్కడ కంటెయినర్ పాఠశాల ఏర్పాటుకు మంత్రి సీతక్క శ్రీకారం చుట్టారు.ములుగు నియోజకవర్గంలోని తాడ్వాయ్ మండలంలో కంటెయినర్ ఆసుపత్రిని మంత్రి సీతక్క అందుబాటులోకి తేవడంతో స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి. అదే కోవలో ఇప్పుడు కంటేయినర్ పాఠశాలను ప్రారంభిస్తున్నారు. ఈ కంటెయినర్ పాఠశాల 25 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవు ఉంటుంది. ఇందులో ఇద్దరు టీచర్లు పనిచేస్తుండగా..వారితో పాటు విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చునే విధంగా కంటేయినర్ పాఠశాలను అందుబాటులోకి తెచ్చారు.

# స్వార్థ రాజకీయాల కోసం గోపాల సముద్రం చెరువుని ధ్వంసం

**చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ను ఆక్రమించిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి ఎమ్మెల్యే**





**టీ మీడియా, సెప్టెంబర్ 16, వనపర్తి బ్యూరో :**

గత ప్రభుత్వంలో కొందరు ప్రజా ప్రతినిధుల స్వార్థ రాజకీయాల కోసం నియోజకవర్గ పరిధిలోని పలు చెరువులను అభివృద్ధి పేరుతో ధ్వంసం చేశారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.సోమవారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ గోపాల సముద్రం చెరువును ఆయన రైతులతో అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు.

కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన చెరువు ఇప్పటివరకు చాలా పటిష్టంగా ఉన్నాయని కేవలం అభివృద్ధి పేరుతో పటిష్టంగా ఉన్న చెరులను ధ్వంసం చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని జేబులు నింపుకున్నారే తప్ప అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. వెల్టూరు చెరువు అలుగు సర్వే చేయించి ఆక్రమణలకు సంబంధించిన వారికి నోటీసులు అందించి వెంటనే తొలగించాలని మండల తాసిల్దార్ను అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.చెరువు కట్ట వెనకాల నీరు లీక్ అవుతున్న స్థలం వద్ద పరిరక్షణ చర్యలు చేపట్టి కట్టను పట్టిష్టం చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**టీ మీడియా, సెప్టెంబర్ 16, మహానంది:**

మహానంది మండలంలోని యు .బొల్లారం, బుక్కాపురం, గాజులపల్లె తదితర గ్రామాల్లో మిలాద్-ఉన్-నబీ వేడుకలు ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మౌలానా ముఫ్తిసాబ్లు మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు కాబట్టి ఆయన ద్వారా వచ్చిన పవిత్రమైన గ్రంథం ఖురాన్ సకల మానవాళి కి మార్గదర్శి అని పేర్కొన్నారు. ఆ ఖురాన్ లో వున్న ప్రతి వాక్యాన్ని ఆచరించాలన్నారు. అందరూ శాంతియుతంగా, ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చాలి అని, ప్రతి ఒక్కరూ ఖురాన్ ధర్మమని పాటిస్తూ ప్రవక్త చూపిన మార్గం లో నడవాలని తెలియజేశారు.

## కెనడాలో హైద్రాబాద్ యువకుడు మృతి

అధికారులు అప్రమత్తమై ప్రణీత్ మృతదేహాన్ని వెలికితీసేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. టొరంటో పోలీసులు ఘటనకు సంబంధించిన పరిస్థితులపై దర్యాప్తు చేస్తున్నారు.



# తలాపున నీళ్లు ఉన్న పంట తడవని వైనం

- వేలాది ఎకరాల్లో పంటలు ఎండు ముఖం
- ముగ్గురు మంత్రులు ఉన్నా ప్రయోజనం సున్నా
- సాగర్ జలాలు రెండు రోజుల్లో వదలకుంటే పోరు తప్పదు
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు

**టీ మీడియా, సెప్టెంబర్ 16, నేలకొండపల్లి**

ఒకవైపు ప్రకృతి బీభత్సం. మరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వెరసి ప్రతిఏటా నిండా మునుగుతున్న రైతన్నలను పట్టించుకునే నాధుడే లేడని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి అనేక వ్యయ ప్రయాసలు కోర్చి పంటలు పండించిన చేతికందే సమయంలో ప్రకృతి బీభత్సాలు రైతన్నను నిత్యం వెంటాడుతూనే ఉన్నాయన్నారు. సోమవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతన్నలు సాగుచేసిన వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. అట్టి వెతల నుండి తేరుకోక ముందే ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో సాగర్ జలాలను విడుదల చేయకపోవడంతో వేసిన పంటలు నీళ్లు అందక నెర్రలు బారుతున్నాయన్నారు. భారీ వర్షాలతో చెరువులు, రిజర్వాయర్లు నిండుకుండల్లా కళకళలాడుతున్న రైతులు సాగు చేసిన పంటలకు నీళ్లు ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతుందని విమర్శించారు. ఇప్పటికే ప్రతి రైతు ఎకరానికి 30 నుండి 50 వేల రూపాయల వరకు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారన్నారు. ఒకవైపు ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిన రుణమాఫీ పథకం సంపూర్ణంగా అమలు కాకపోవడంతో తిరిగి బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం రైతన్నలను తీవ్ర ఆవేదనకు గురిచేస్తుందన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. నీట మునిగిన పంటలను సందర్శించడం తప్ప ప్రయోజనం శూన్యమన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మరో రెండు రోజుల్లో సాగర్ జలాలను విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడాలని లేనియెడల రైతులందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, కట్టెకోల వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, రైతు సంఘం నాయకులు ఆలగడప అంజయ్య, ఇంటూరి అశోక్ పాల్గొన్నారు.

# డెంగ్యూ ఫీవర్‌తో విద్యార్థిని మృతి

- కుటుంబంలో గ్రామంలో విషాద ఛాయలు

**టీ మీడియా, సెప్టెంబర్ 16, దుమ్ముగూడెం**

డెంగ్యూతో యువతి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని తూరుబాకలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మోతుకూరి వరప్రద (20) డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఐదు రోజుల క్రితం జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు స్థానికంగా వైద్యం చేయించారు. జ్వరం తీవ్రత పెరగడంతో కుటుంబ సభ్యులు భద్రాచలంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. వైద్యులు డెంగ్యూ ఫీవర్ అని తెలిపారు. యువతి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచనల మేరకు కుటుంబ సభ్యులు ఖమ్మం తరలించి ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించారు. పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందింది.

**పెళ్లి పీటలు ఎక్కాల్సిన యువతి మృత్యు ఒడిలోకి**

తూరుబాక గ్రామానికి చెందిన మోత్కూరి రాజశేఖర్, ఏసుమణి దంపతులకు కూతురు వరప్రధతో పాటు ఇంటర్మీడియట్ చదువుతున్న కుమారుడు ఉన్నారు. రాజశేఖర్ ఏసుమణిలు కూలి పనులు చేసుకుంటూ పిల్లలను చదివిస్తున్నారు. డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న వరప్రధకు గత నెల రోజుల క్రితం భద్రాచలం పట్టణానికి చెందిన ఓ యువకుడితో వివాహం చేసేందుకు నిశ్చయ తాంబూలాలు అందుకున్నారు. ఇంకో నెల రోజుల్లో వివాహం సైతం చేసేందుకు ఇరు కుటుంబాలు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**టీ మీడియా, సెప్టెంబర్ 16, వనపర్తి బ్యూరో :**

మన సంస్కృతికి సాంప్రదాయాలకు ఆనవాలైన పండగలు మతసామరస్యానికి ప్రతీకలని పండగలు నిర్వహించుకోవడం వల్ల మనుషుల మధ్య ఐక్యత నెలకొంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించుకునే “మిలాద్ ఉన్ నబి” సందర్భంగా సోమవారం వనపర్తి పట్టణంలోని గాంధీచౌక్ లో గల మహమ్మదీయ మసీదులో చేపట్టిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అందుకు సానుకూలంగా స్పందించి ఆయన త్వరలోనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్లచందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, అబ్బుభాకర్ బీన్ మహమ్మద్, అబ్బు ఖాసిం, తస్లీమ్, అస్లాబీన్ ఇస్మాయిల్, కౌన్సిలర్లు బి వెంకటేశ్వర్లు, సుమిత్ర యాదగిరి, ఎల్ఐసి కృష్ణ, భాషా నాయక్, నక్క రాములు, లక్ష్మీ రవి యాదవ్,అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, ఎస్ ఎల్ ఎన్ రమేష్ ,మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లతీఫ్, సూరి రాజబాబు, రాజసింహారెడ్డి, అయూబ్ ఖాన్ , ఏఆర్ గౌడ్, చుక్క రాజు, కూరగాయల రవి, రంజిత్, రఘు యాదవ్, వసీం, ఇర్ఫాన్, సమీర్, సోమేర్, అస్లాం ముఖిద్, పజిల్ జాంగిర్, షేక్ బషీర్, మోహన్ రాజ్, రాజు, నరేష్ సాగర్, శ్రీశైలం, నావల్ నా బిల్ కొమ్ముటిల్లు పి వెంకటేష్ గజ్జల విజయ్ తాడిపర్తి ఉదయ్ ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో పర్యటించిన వైరా ఎమ్మెల్యే

**తుఫాన్ బాధితులకు పరామర్శ**

**గణేష్ మండపాల వద్ద పూజలు**



**టీ మీడియా, సెప్టెంబర్ 16,కారేపల్లి**

: వైరా ఎమ్మెల్యే మలోత్ రాందాస్‌నాయక్ సోమవారం కారేపల్లిలో పర్యటించారు. కారేపల్లిలోని భరత్‌నగర్, రైల్వే కాలనీ, యాదవ్ బజార్, బీసీ కాలనీ, బస్టాండ్ సెంటర్‌లోని వినాయక మండపాలను దర్శించి పూజలు చేశారు. గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా అనందోత్సవాలతో జరుపుకోవాలని కోరారు. అనంతరం కారేపల్లిలో తుఫాన్‌తో ఇల్లు కూలిన బాధితులను పరామర్శించారు. ప్రభుత్వ తక్షణ సాయం పై ఆరా తీశారు. బాధితులకు ఇందిరమ్మ ఇంటికి భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాన్‌తో అనేక మంది నష్ట పోయారని వారు భయపడాల్సి అవసరం లేదని ప్రభుత్వం అదుకుంటుందన్నారు. అనంతరం విద్వాన్ స్కూల్ అధినేత తాతా శ్రీనివాసరావు సతీమణి తాతా కరుణ మోకాలుకు ఆపరేషన్ కావటంతో అమెను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ), సొసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, నాయకులు గుగులోత్ భీముడు, దారావత్ వినోద్, పెద్దబోయిన ఉమాశంకర్, ఎండీ.యాకూబ్ అలీ, హనీఫ్, నాగవేణి, షఫీ, మజీద్ పాష, తాజుద్దీన్, వాంకుడోత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన హోంగార్డు మృతి



**టీ మీడియా, సెప్టెంబర్ 16,కారేపల్లి :**

విధులకు ఖమ్మం వెళ్తూ అధివారం రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హోంగార్డు భూక్యా చందర్(40) ఖమ్మంలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసుల కధనం ప్రకారం... కారేపల్లి మండలం మాధారం నుండి ఖమ్మం ట్రాఫిక్ పోలీస స్టేషన్‌లో విధులకు హోంగార్డు భూక్యా చందర్ మోటర్ సైకిల్‌పై వెళు న్నాడు. భూక్యా చందర్ నడుపుతున్న మోటర్ సైకిల్ (ఏపీ 20 ఏఈ 6068) చీమలవారిగూడెం మూలమలుపు వద్ద అదుపుతప్పి కింద పడగా అతని తలకు తీవ్రమైన గాయాల్కెనాయి. అతనిని వెంటనే చుట్టుపక్కల వారు 108 ద్వారా ఖమ్మం కిమ్స్ అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భావమర్ధి పిర్యాదు మేరకు కారేపల్లి ఏఎస్సై రాజకుమారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నదానం కార్యక్రమం



**టీ మీడియా సెప్టెంబర్ 16,**

**పటాన్ చేరు:** నియోజక వర్గం అమీన్పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలను ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నామన్నారు.. ఈ గణేష్ దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాలనుండి గణనాథుని దర్శించుకుంటారని కమిటీ సభ్యులు అన్నారు..ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు వచ్చి అన్నదాన ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లోకేష్ స్వామి, మల్లేష్, ప్రవీణ్, వినోద్, శ్రీకాంత్ నవీన్, చంద్రకాంత్, మల్లేష్ ,యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 3 నుంచి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

**-ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి.**



**టీ మీడియా, సెప్టెంబర్ 16, మహానంది:**

మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరీ అమ్మవారికి అక్టోబర్ 3 వ తేదీ నుండి 12 వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై దేవస్థానం కార్యాలయంలో ఏఈఓ లు, ఇన్స్పెక్టర్లు, వేదపండితులు, ప్రధానార్చకులు,ఉపప్రధానార్చకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈవో మాట్లాడుతూ..ఉత్సవాల్లో అలంకారాలు,పూజలు, యాగాలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు.భక్తులు 13 వేల రూపాయల చెల్లించి, ఒక్క రోజు ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహించే పూజల్లో పూర్తిగా అన్నింట్లో పాల్గొనవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు వై.మధు. ఓ వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి,వేదపండితులు రవిశంకర అవధాని, ప్రధానార్చకులు అర్జునశర్మ,ఉప ప్రధానార్చకులు జనార్ధన శర్మలు పాల్గొన్నారు.

# యన్ బి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా - ఐ జె



**టీ మీడియా, సెప్టెంబర్ 16,సత్తుపల్లి**

: జె వి అర్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ లో జరుగుతున్న టీ యన్ బి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. మాట్లాడుతూ ఆటల పోటీల్లో గెలుపు ఓటములు సహజమని వాటిని క్రీడాస్ఫూర్తితో తీసుకొని ముందుకెళ్లాని సూచించారు.

మొదటి విజేతగా ఐ జె టీమ్ నిలిచింది. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి కౌన్సిలర్స్, కాంగ్రెస్ పట్టణ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ అవుట్ పోస్ట్ ప్రారంభించిన సీపీ



**టీ మీడియా,సెప్టెంబర్ 16, గోదావరిఖని ప్రతినిధి:**

రామగుండం కమిషనరేట్ పరిధి గోదావరిఖని శివారులోని గోదావరి నది బ్రిడ్జిపై ఏర్పాటుచేసిన పోలీస్ ఔట్ పోస్టును రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిపి చైతన్య డిసిపి అడ్మిన్ రాజు ఏసిపి రమేష్ ఏఆర్ ఏసిపి సురేందర్ గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, టూ టౌన్ సిఐ తో పాటు ఇతర పోలీసు అధికారులు వామనమూర్తి, దామోదర్,సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు బాధితులకు మహిళా దర్జీల సాయం



**టీ మీడియా, సెప్టెంబర్ 16,సత్తుపల్లి:**

ఖమ్మం మున్నేరు వరదలకు గురి అయిన అగ్రహారం బాధితులకు సత్తుపల్లి కి చెందిన మహిళా టైలర్స్ సంఘం ఆధ్వర్యంలో మంచికంటి భవన్ వద్ద 80 వేల రూపాయల విలువ చేసే నిత్యావసరాలు,దుస్తులు ఐద్వా రాష్ట్ర,జిల్లా నేతల చేతుల మీదుగా పంపిణీ చేశారు.నేతలు మాచర్ల భారతి,బండి పద్మ,బుగ్గవీటి సరళ లు టైలర్స్ నేత జాజిరి జ్యోతి టీంను అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీను,అరుణ,కవిత,మల్లీశ్వరి,మున్నీ,చాందినీ, భరత్,ఇమామ్ లు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ళు అరెస్ట్



**టీ మీడియా, సెప్టెంబర్ 16, పెద్ద దోర్నాల :**

పెద్ద దోర్నాల మండలంలోనియడవల్లి గ్రామంలో పేకాట శిబిరాల పై పోలీసులు దాడులు నిర్వహించారు. కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో దోర్నాల ఎస్సై.సిబ్బందితో కలిసి వెళ్లి .ఈ దాడుల్లో పేకాట ఆడు తున్న 7 మందిని అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి రూ 1650 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పెద్ద దోర్నాల. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు . పాల్పడిన. పేకాట. జూదం. వంటి. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని. హెచ్చరించారు.

# నదీ తీరానికి గణనాథుడు



**టీ మీడియా, సెప్టెంబర్ 16, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో గణేష్ నవరాత్రులు ముగించుకొని గణనాథుడు సోమవారం వీధుల్లోకి వచ్చి భక్తులందరికీ దర్శనం ఇవ్వడం జరిగింది. భక్తులందరూ మంగళ హారతులతో స్వాగతం పలికి,కొబ్బరికాయలు కొట్టి,మొక్కులు తీర్చుకొని అందరినీ చల్లంగా చూడాలని ఆ ల ం బ ో ద . ం ు న్న కోరుకున్నారు.శోభయమానంగా గంగా జలాలకు బయలుదేరిన బొజ్జ గణపయ్య ను సంతోషంగా మహిళలందరూ కోలాటాలాడుతూ, డాన్సులతో రాజీవ్ చౌక్ శోభయాత్రలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి,ఆర్కెపి ఎస్సై జి.రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను ముగించుకొని ఆఖరి ఘట్టమైన నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించగా క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని మొత్తం 82 గణేష్ మండపాలు ఉన్నాయన్నారు. నవరాత్రులను సాంప్రదాయ ప్రకారం,కన్నుల పండుగ, పార్టీలకతీతంగా అందరూ కలిసి రాజీవ్ చౌక్ లో ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.అందరు కలిసి రాజీవ్ చౌక్ కు వచ్చి శోభయాత్రులో పాల్గొని,నదీ తీరానికి బయలుదేరారు.ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు రాజీనామా



**టీ మీడియా, సెప్టెంబర్ 16,కారేపల్లి :**

బీఆర్ఎస్ కి సోమందుల నాగరాజు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కారేపల్లి చెందిన ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు సోమవారం బీఆర్ఎస్ క్రియశీలక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో ఉద్యమ స్ఫూర్తి నశించిందని, ఉద్యమకారులకు సముచిత స్థానం లభించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లీడర్లు ఎక్కువ క్యాడర్ తక్కువ అనే రీతిలో బీఆర్ఎస్ ఉందన్నారు. క్యాడర్‌ను పట్టించుకునే నాధుడు లేక అవస్థలు పడుతున్నామన్నారు. మనస్థాపంతో బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తాను ఏ పార్టీలో చేరదల్చుకోలేదన్నారు.

## బైబై గణేషా..( మొదటిపేజీ తరువాయి)

రామంతాపూర్, శ్రీ రమణ జంక్షన్, ఛే నంబరు, తిలక్‌నగర్, ఓయూ ఎన్‌సీసీ గేట్, విద్యానగర్ జంక్షన్, ఫీవర్ ఆస్పత్రి, బర్కత్‌పుర జంక్షన్ మీదుగా వెళ్లాలి.. ఆ ఊరేగింపులు నారాయణగూడ వైఎంసీఏ కూడలికి చేరుకొని, ఆర్టీసీ క్రాస్ రోడ్డు నుంచే వచ్చే ఊరేగింపుతో కలవనుంది.–దిల్‌సుఖ్‌నగర్ నుంచి వచ్చే గణేష్ విగ్రహాలు ఐఎస్ సదన్, సైదాబాద్, చంచల్‌గూడ ఉంచి వచ్చే ఊరేగింపుతో నల్గొండ ఎక్స్ రోడ్డులో కలవనుంది.తార్నాక వైపు వచ్చే విగ్రహాలు ఉస్మానియా విశ్వవిద్యాలయం దూర విద్యాకేంద్రం రోడ్డు, అడిక్‌మెట్ వైపు వెళ్లి విద్యానగర్ మీదుగా ఫీవర్ ఆసుపత్రి వద్దకు చేరుకోనున్నాయి.టోలిచౌకి, రేతిబౌలి, మెహిదీపట్నం వైపు నుంచి వచ్చే గణేష్ విగ్రహాలు మాసబ్‌ట్యాంక్, అయోధ్య జంక్షన్, నిరంకారి భవన్, ద్వారకా హెూటల్ జంక్షన్, ఇక్బాల్ మినార్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్‌కు వెళ్లనున్నాయి.ఎర్రగడ్డ నుంచి వచ్చే విగ్రహాలు ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్ మీదుగా మెహిదీపట్నం నుంచి వచ్చే ఊరేగింపు నిరంకారి భవన్ వద్ద చేరి, ఎన్టీఆర్ మార్గ్ వరకు వెళ్లనున్నాయి.టప్పాచబుత్ర, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల నుంచి వచ్చే గణేష్ విగ్రహాలు సీతారాంబాగ్, బోయిగూడ కమాన్, వోల్గా హెూటల్ ఎక్స్‌రోడ్, గోషామహల్,మాలకుంట జంక్షన్ మీదుగా వెళ్లి ఎంజేఎం దగ్గర ప్రధాన ఊరేగింపులో కలువనుంది.18వ తేదీ వరకూ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.

## నేడు సీఎం పదివికి రాజీనామా

14 విభాగాలకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న ఆమె.. కేబినెట్ మంత్రుల్లో అత్యధిక విభాగాలను కూడా చూస్తున్నారు. విద్య, ఆర్థికం, ప్రణాళిక, పీడబ్ల్యూడీ, వాటర్, పవర్, పౌర సంబంధాలు వంటి కీలక శాఖలను అతిశీ నిర్వహిస్తున్నారు. ఎడ్యుకేషన్‌పై వేసిన స్టాండింగ్ కమిటీకి ఆమె చైర్‌పర్సన్‌గానూపనిచేశారు.అతిశీతోపాటు సౌరభ్ భరద్వాజ్, కైలాశ్ గెహ్లాట్, గోపాల్ రాయ్, ఎంపీ రాఘవ్ చద్దా పేర్లను ఆప్ పరిశీలిస్తున్నట్టు మీడియాలో వార్తా కథనాలు వెలువడ్డాయి. కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ పేరు కూడా తెరపైకి వచ్చింది. ఇక మనీశ్ సిసోడియా కేజ్రీవాల్ బాటలోనే పయనిస్తున్నారు. ప్రజలు తన నిజాయితీని ఆమోదిస్తే మాత్రమే తాను కూడా మళ్లీ ఉప ముఖ్యమంత్రిగా తిరిగి వస్తానంటూ తన నిర్ణయాన్ని ప్రకటించారు. మరోవైపు ఇక ఇవాళ ఉదయం కేజ్రీని సిసోడియా కలిశారు. రాజీనామా ప్రకటన తర్వాత ఆప్ చీఫ్‌తో సిసోడియా తొలిసారి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై చర్చ జరిగినట్లు తెలిసింది.

## రిజిస్ట్రార్ కార్యాలయాల్లో..

ప్రతిబింబంగా నిలుస్తాయన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని అధికారులు ప్రజాసేవకులే అన్న భావన కల్పించగలుగుతామన్నారు. నిస్వార్థమైన సేవలందించి ప్రజల నుండి మన్ననలను పొందేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని గద్దె రామ్మోహన్ కోరారు. కార్యక్రమంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ కమీషనర్ శేషగిరి బాబు, విజయవాడ డిఐజి రవీంద్రనాథ్, ఎన్టీఆర్ జిల్లా రిజిస్ట్రార్ విఎస్ఆర్ ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ (ఆడిట్) కె రామారావు, గుణదల సబ్ రిజిస్ట్రార్లు కే.ప్రసాదరావు, ఎం. కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.